అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



గౌతంనగర్: ఇందిరా నెహ్రూనగర్‌లోని పెద్ద రాగిచెట్టు కట్ట మైసమ్మ దేవాలయానికి భక్తుడు సుదం చంద్‌రావుట్ రూ.1,60,000లతో అమ్మవారికి కవచాలు అందజేశారు. ఆలయంలో హోమం, అన్న ప్రసాద వితరణ చేశారు. మండల్ రాధాకృష్ణయాదవ్, కాంగ్రెస్ బీ–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు, బాలరాజుయాదవ్, రాంచందర్, సిద్దు, యాదగిరి, సుమలత, కొమరయ్య, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గరికపాటి ప్రవచనం



గౌతంనగర్: సాయినగర్‌లోని సాయిబాబా కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం అయ్యప్పస్వామి '18 మెట్లు, 18 అధ్యాయాలు' అనే అంశంపై ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు హాజరై విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా గరికపాటి దంపతులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ సన్మానించారు. అయ్యప్పస్వాములు, సాయిసమాజ్ చారిటబుల్ ట్రస్ట్, భక్తులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



మేడిపల్లి: మేడిపల్లి లయన్స్ క్లబ్ సేవలను దశలవారీగా విస్తరిస్తామని మేడిపల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాథంగౌడ్ అన్నారు. ఆదివారం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మేడిపల్లి మండలంలో తమవంతు బాధ్యతగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పల్లె బాల్‌రాజ్‌గౌడ్, బింగి బిక్షపతి, లావణ్య, హరినాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



గౌతంనగర్: తెలంగాణ మైనార్టీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మల్కాజిగిరి నియోజకవర్గం కో–ఆర్డినేటర్‌గా మల్కాజిగిరికి చెందిన ఎంఎస్.సంతోష్‌రావు నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి పదవుల కేటాయింపులో న్యాయం చేస్తున్నారన్నారు. పదవీ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

స్వామియే శరణం అయ్యప్ప



గౌతంనగర్: డివిజన్‌పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో బాలరాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం 16వ అయ్యప్పస్వామి మహాపడిపూజ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఘట్‌కేసర్: బాల్యంలో తమతో చదువుకున్న మిత్రుడు మరణించడంతో జెడ్పీ ఎదులాబాద్ పాఠశాల 1995–96 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కామరాజు హన్మంత్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 35 వేలు అందజేశారు. వారు మాట్లాడుతూ.. తమ బ్యాచ్‌లో ఎవరు మరణించినా వారి కుటుంబాన్ని ఆదుకున్నామన్నారు. 1995–96 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలపై నిఘా!

- మద్యం సేవించి రోడ్లపైకి రావొద్దని పోలీసుల సూచనలు
- న్యూసెన్స్ చేస్తే సహించేది లేదని హెచ్చరిక



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఉప్పల్: మల్కాజ్‌గిరి పోలీసులు నూతన సంవత్సర వేడుకలపై దృష్టి సారించారు. ముఖ్యంగా పబ్‌లు, రిసార్ట్స్, బార్ అండ్ రెస్టారెంట్లపై ప్రత్యేక నిఘా వేశారు. యువత మాదక ద్రవ్యాల భారిన పడకుండా ఉండేందుకు అన్ని విధాలుగా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ముమ్మరంగా తనిఖీలు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే అన్ని వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేసిన తర్వాతే నగరంలోకి అనుమతిస్తున్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలో కేపాల్ నుంచి నాచారం పోలీస్‌స్టేషన్ పరిధి వరకు అన్ని కూడళ్లలో ప్రత్యేక టీమ్‌లతో పోలీసులు పహారా కాస్తున్నారు.

అనుమానం వస్తే వదిలి పెట్టం

ప్రతి కూడలి వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎలాంటి అనుమానం వచ్చినా వదిలి పెట్టకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు ఏసీపీ చక్రపాణి తెలిపారు.

భారీ బందోబస్తు

డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు బాంబు స్క్వాడ్, ఎస్‌ఓటీ పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు, షీటీమ్‌లు, క్రైం పార్టీలు నిరంతరం ప్రతి కదలికను గమనిస్తూనే ఉంటారు.

సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అన్ని కూడళ్లలో అనుసంధానం చేసిన సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తూ.. న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి విషాదకర ఘటనలు జరగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.

యువత కదలికలపై ప్రత్యేక దృష్టి

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి డివిజన్‌లో అన్ని పోలీస్‌స్టేషన్లలో నూతన సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని యువత కదలికలపై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి రోడ్లపైకి రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

మద్యం, మాదక ద్రవ్యాల జోలికెళ్తే కఠిన చర్యలు

మద్యం, మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, ఇతరులు ఇబ్బంది పడేలా వ్యవహరిస్తే సహించేది లేదని, ఏసీపీ చక్రపాణి స్పష్టం చేశారు. అనవసరమైన విషయాల్లోకి వెళ్లి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు పెడతామని హెచ్చరించారు.

డీజేలకు అనుమతి లేదు

నూతన సంవత్సర వేడుకలకు డీజే అనుమతులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వాడితే యాజమాన్యాలపై కేసులు పెడతామన్నారు.

డ్రగ్స్ రహిత వేడుకలకు చర్యలు తీసుకున్నాం..



మాదక ద్రవ్యాల వినియోగంపై ఇప్పటికే ఉక్కుపాదం మోపాం. డ్రగ్స్ రహిత నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. గత వారం రోజుల నుంచి అన్ని షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు, క్లబ్‌లు, రిసార్ట్స్‌లలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎవరైనా పరిధి దాటితే వారిపై తగిన చర్యలు తీసుకుంటాం.

– చక్రపాణి, మల్కాజిగిరి ఏసీపీ

ముందస్తు అనుమతి తప్పనిసరి

రిస్టార్టు యాజమాన్యాలు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలంటే ముందస్తుగా రాచకొండ సీపీ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాలని చెప్పారు. అనుమతులు లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డితో నూతన సభ్యులు

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శివానగర్ ఫేస్–2 నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రమేష్‌చారి, ప్రెసిడెంట్ రంజిత్, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్‌యాదవ్, జనరల్ సెక్రటరీ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ బ్రహ్మచారి, ట్రెజరర్ వినోద్‌కుమార్, జాయింట్ ట్రెజరర్ నవీన్‌చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిమల్లేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహ, వెంకటేష్‌చారి, వెంకటేష్ ఉన్నారు.

కూలిన ప్రహరీ.. తప్పిన ప్రమాదం



మౌలాలి: మౌలాలి డివిజన్ సాయినాథపురంలోని పక్షిరాజ్ అపార్ట్‌మెంట్ ప్రహరీ కుప్పకూలింది. అపార్ట్‌మెంట్ పక్కనే కడుతున్న కట్టడం కారణంగా తమ గోడ కూలిపోయిందని, అపార్ట్‌మెంట్ వాసులు మండిపడుతున్నారు. బల్దియా అనుమతులకు విరుద్ధంగా అనేకసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. వర్షాకాలంలో సెల్లార్ తవ్వడంతోనే ప్రహరీ కూలిందని, కనీస జాగ్రత్తలు తీసుకోలేదని వాపోయారు. ఈ ఘటనపై ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని అపార్ట్‌మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

గౌతంనగర్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని భాష్యం విద్యాసంస్థల జెడ్‌ఈవో మార్కండేయులు అన్నారు. ఆదివారం సాయంత్రం లాలాగూడలోని రైల్వే గ్రౌండ్‌లో స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సింగర్ శివాని, రజిత, ప్రిన్సిపాల్ కోమలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై ఆరా



బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆదివారం బోడుప్పల్ కమిషనర్ రామలింగం పరిశీలించారు. సర్వే వివరాలను సూపర్‌వైజర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 15,484 మంది దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటి వరకు 10వేల మందిని సర్వే చేసినట్లు వివరించారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శంకరానంద కళాక్షేత్ర శిష్యబృందం నృత్యోపహార నృత్య ప్రదర్శన చేశారు. పుష్పాంజలి, గణేశ్వందనా, దారువర్ణం, మరకత మణిమయ, తిల్లాన, భజన తదితర అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

బీజేపీలో చేరిన కార్పొరేటర్



కార్పొరేటర్ మీనాఉపేందర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఈటల

అల్వాల్: బీఆర్‌ఎస్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి బీజేపీలో చేరారు. ఆదివారం కార్పొరేటర్‌తో పాటు బీఆర్‌ఎస్ నేతలు సాయికిరణ్‌రెడ్డి, ఉత్తమ్‌రెడ్డి, అక్రమ్‌సాయి, శ్యామ్, రమేష్, రాజు, ఆల్బర్ట్‌రాజ్, మోహిత్, అజయ్, జాన్, జోషియా, రమేష్, సురేష్, ప్రమోద్, గ్రీజ, ఉమారాణి, ఆకాంక్ష, లక్ష్మి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ ఎం.రాంచందర్‌రావులు వారిని బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం ప్రశాంతంగా ఉండడానికి కారణం బీజేపీనేనని, ఏ పార్టీలోనైనా జాతీయ అధ్యక్షుడి దగ్గర నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు ఈ పార్టీ నాది అనే భావన ఉంటేనే పార్టీ మనుగడ ఉంటుందన్నారు. బీజేపీ పార్టీలో ప్రతి ఒక్కరూ ఓనర్లేనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో బీజేపీకి పటిష్టమైన కేడర్ ఉందని కార్పొరేటర్ మీనా పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత

మేడిపల్లి: క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత, ఆరోగ్యంగా ఉంటామని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో కార్ల్ బ్యాండంటన్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అకాడమీలో శిక్షణ పొంది అండర్ – 11 చాంపియన్‌షిప్‌లో పాల్గొని కాంస్యం సాధించిన అయాన్, కిషోర్‌లను అభినందించారు. నిర్వాహకులు నళిని మధుసూదన్, అవినాష్‌రెడ్డి, హెడ్‌కోచ్ సురేష్, దీప్తిశాలిని, శ్యామ్, క్రీడాకారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

19న గట్టు మైసమ్మ జాతర

ఘట్‌కేసర్: ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినం అనంతరం వచ్చే ఆదివారం రోజున నిర్వహించనున్న శ్రీ గట్టుమైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శ్రీ గట్టు మైసమ్మ జాతర నిర్వాహణపై ఆదివారం నాయకులు, కుల పెద్దలు, గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. జనవరి 19న జాతరను వైభవంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఈఓ భాగ్యలక్ష్మీ, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్, వెంకట్‌రెడ్డి, మల్లేష్, నాయకులు అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, నాగరాజ్ ముదిరాజ్, ఆలయ ధర్మకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సంతాప సభలో ఎమ్మెల్యే కూనంనేని

అల్వాల్: సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్, మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రసాద్‌ల మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం రాత్రి యాప్రాల్‌లో బలమల్లేష్, రొయ్యల కృష్ణమూర్తి, పోటు ప్రసాద్‌ల సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అమరుల ఆశయ సాధనకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఇదే వారికిచ్చే అసలైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్, జీవకన్, వీఎస్.బోస్, కాంతయ్య, పుట్టా లక్ష్మణ్, ఉమామహేష్, దశరథ్, సహదేవ్, శంకర్, కిషన్, జంగయ్య, కృష్ణ, నిర్మల, నరసింహ, లక్ష్మి, బాలమల్లేష్ సతీమణి వందన పాల్గొన్నారు

అంబేడ్కర్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న సత్యనారాయణ, రఘు

ఘట్‌కేసర్: అంబేడ్కర్ 60 దేశాల రాజ్యాంగాలు చదివి భారత్‌కు రాజ్యాంగం అందజేశాడని హోలియా దాసరి సంక్షేమ సంఘం మున్సిపల్ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రఘు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, దాసు, నర్సింగ్‌రావు, రాజేష్‌కుమార్, దశరథ, భిక్షపతి, సమ్మయ్య, రాజు, కృష్ణ, గణేష్‌కుమార్, జ్ఞానేశ్వర్, రాములు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వదోష నివారణ మహాయజ్ఞంలో హరియాణా గవర్నర్

మేడ్చల్ రూరల్: టెంకాయ విశిష్టతను తెలిపేందుకే సర్వదోష నివారణ మహాయజ్ఞంలో టెంకాయలు కొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సాయిగీత ఆశ్రమ వ్యవస్థాపకులు సద్గురు సాయికుమార్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సాయిగీత ఆశ్రమంలో ప్రతి యేటా డిసెంబర్ చివరి ఆదివారం సర్వదోష నివారణ మహాయజ్ఞం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సద్గురు మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం, విశ్వశాంతి, పంచభూత శాంతి కోసం ఈ సర్వదోష నివారణ మహా యజ్ఞాన్ని గత 60 ఏళ్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ యజ్ఞంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న సీఐ గోవిందరెడ్డి

మేడిపల్లి: దివ్యాంగులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని బలమోరిరావు సుమన్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి హాజరై మాట్లాడారు. దివ్యాంగుల చట్టాలు, వారి హక్కులపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్, డయల్ 100 ప్రాముఖ్యతను వివరించారు. కార్పొరేటర్ పోచయ్య, పోలీస్ సిబ్బంది, కొత్త కిషోర్‌గౌడ్, వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు కొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ల ఆవిష్కరణ



శివసాయినగర్ కాలనీ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఆవిష్కరణలో శ్రీకృష్ణయాదవ సంఘం సభ్యులు



ముదిరాజ్ సంఘం కేలండర్ ఆవిష్కరణలో..

గౌతంనగర్: మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 2025 నూతన కేలండర్‌ను ఆదివారం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం నేతలు సంజయ్ నగర్‌లో ఆవిష్కరించారు.

- మల్కాజిగిరి శ్రీకృష్ణయాదవ్ సంఘం కేలండర్‌ను ఆదివారం మల్లిఖార్జుననగర్‌లోని మల్లన్న దేవాలయంలో మండల్ రాధాకృష్ణ, శివకుమార్ యాదవ్, శ్రీకృష్ణయాదవ్ సంఘం సభ్యులు ఆవిష్కరించారు.

ఉప్పల్: వాసవి మిత్ర మండలి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా నూతన కేలండర్‌ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. వాసవిమిత్ర మండలి అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, శ్రీనివాస్, తిరుమలేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డ కుమ్మరి సంఘం కేలండర్‌ను కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. బన్నాల ప్రవీణ్, జగన్, సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భానుచందర్, కోశాధికారి కుమార్ పాల్గొన్నారు.

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన నూతన కేలండర్లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ఆవిష్కరించారు. హెచ్‌బీ కాలనీ, నల్లపోచమ్మ ఆలయం, హెచ్‌బీకాలనీ ఫేజ్–2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్లను వారు ఆవిష్కరించారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్ కాలనీ, నాగర్జుననగర్ కాలనీ, ఇంద్రనగర్ కాలనీ అసోసియేషన్లు రూపొందించిన నూతన కేలండర్లను ఎమ్మెల్యే, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వేర్వేరుగా ఆవిష్కరించారు. మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాంప్రదీప్, ప్రవీణ్, పద్మారెడ్డి, జంపాల్‌రెడ్డి, మహేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, గోపాల్‌యాదవ్, తిరుమలేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి, మిత్ర మండలి సభ్యులు



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్



కేలండర్ ఆవిష్కరణలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి